ప్రజాజ్యోతి
బుధవారం ఏప్రిల్, 15 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

## రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు...



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు

అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల ద్వారా ఆర్థిక సాధికారత


యువతకు ఉపయోగపడే విధంగా స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు

అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

08

# జగిత్యాల కాంగ్రెస్‌లో కో-ఆప్షన్ మంటలు...

## మంత్రి అడ్లూరి వర్సెస్ ఎమ్మెల్యే సంజయ్..




పాత కాంగ్రెస్ సీనియర్ నేతలకు మొండిచేయి..

ఎమ్మెల్యే అనుచరులకు పదవులు..

ముఖ్యమంత్రి వద్దకు పంచాయతీ!

2

జగిత్యాల కాంగ్రెస్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. మొన్నటి వరకు జీవన్ రెడ్డి వ్యవహారం ఉండగా, ఇప్పుడు పాత కాంగ్రెస్ సీనియర్ నాయకులకు, ఎమ్మెల్యే సంజయ్ మధ్య ఉన్న వర్గ విభేదాలు, మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుల నియామకంతో బహిర్గతమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తన అనుచరులకె పదవులు ఇవ్వగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాలనియోజకవర్గ పాత సీనియర్ నాయకులకు మద్దతు ఇవ్వడంతో 'ఆధిపత్య పోరు' ఇప్పుడు రాష్ట్ర రాజధానికి చేరింది. ఇటీవల జగిత్యాల మున్సిపాలిటీలో ముగ్గురు కో-ఆప్షన్ సభ్యుల నియామకం ఉండగా, ఈ మూడు పదవులూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన అనుచరులకే కట్టబెట్టుకున్నారనేది పాత సీనియర్ కాంగ్రెస్ నేతల ప్రధాన ఆరోపణ. మాజీ మంత్రి జీవన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో వెళ్లేందుకు సిద్ధమవగా ,తాము మాత్రం కాంగ్రెస్ పార్టీ నమ్ముకుని ఉన్నామని , పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా మోసిన మాకు గుర్తింపు ఎక్కడ?" అని సీనియర్ కార్యకర్తలు మంత్రి అడ్లూరిని నిలదీయడం పార్టీలో కలకలం రేపుతోంది.

## మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం...

మహిళా సాధికారతకు వీ-హబ్ కీలక వేదిక

డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో యువతకు కొత్త అవకాశాలు

టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి – ఉద్యోగాలకు మార్గం

టి-ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఆధునిక విద్య

వీ-హబ్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

11



## రోడ్డు భద్రతకే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

10

మానవ తప్పిదాలే ప్రమాదాలకు కారణం

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



# జగిత్యాల కాంగ్రెస్‌లో 'కోఆప్షన్' మంటలు..

- **మంత్రి అడ్లూరి వర్సెస్ ఎమ్మెల్యే సంజయ్..**
- **పాత కాంగ్రెస్ సీనియర్ నేతలు కు మొండిచేయి..**
- **ఎమ్మెల్యే అనుచరులకు పదవులు..**
- **ముఖ్యమంత్రి వద్దకు పంచాయతీ!**

**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్14(ప్రజాజ్యోతి):**

జగిత్యాల కాంగ్రెస్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. మొన్నటి వరకు జీవన్ రెడ్డి వ్యవహారం ఉండగా, ఇప్పుడు పాత కాంగ్రెస్ సీనియర్ నాయకులకు, ఎమ్మెల్యే సంజయ్ మధ్య ఉన్న వర్గ విభేదాలు, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల నియామకంతో బహిర్గతమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తన అనుచరులకె పదవులు ఇవ్వగా , మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాలనియోజకవర్గ పాత సీనియర్ నాయకులకు మద్దతు ఇవ్వడంతో 'ఆధిపత్య పోరు' ఇప్పుడు రాష్ట్ర రాజధానికి చేరింది. ఇటీవల జగిత్యాల మున్సిపాలిటీలో ముగ్గురు కోఆప్షన్ సభ్యుల నియామకం ఉండగా, ఈ మూడు పదవులూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన అనుచరులకే కట్టబెట్టుకున్నారనేది పాత సీనియర్ కాంగ్రెస్ నేతల ప్రధాన ఆరోపణ. మాజీ మంత్రి జీవన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో వెళ్లేందుకు సిద్ధమవగా ,తాము మాత్రం కాంగ్రెస్ పార్టీ నమ్ముకుని ఉన్నామని , పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా మోసిన మాకు గుర్తింపు ఎక్కడ?" అని సీనియర్ కార్యకర్తలు మంత్రి అడ్లూరిని నిలదీయడం పార్టీలో కలకలం రేపుతోంది.

**మంత్రికి సెగ.. 'పాత' నేతల ఆవేదన..**

మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మారుతున్నా తరుణంలో, ఆయన వెంట వెళ్లకుండా పార్టీకి విధేయులుగా ఉన్న తమకు ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై పాత కాంగ్రెస్ నేతలు తీవ్ర అసహనంతో ఉన్నారు.

ఎమ్మెల్యే తీరుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వద్ద సీనియర్లు తమ గోడు వెళ్లబోసుకున్నారు.మాకు ఇచ్చే విలువ ఇదేనా?" అంటూ 70 మందికి పైగా సీనియర్ కార్యకర్తలు మంత్రిని నిలదీయడం, పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.





**హైదరాబాద్‌కు పయనం..**
**ముఖ్యమంత్రి తో భేటీ!**

జగిత్యాల సెగ ఇప్పుడు గాంధీ భవన్‌కు తాకనుంది. మంత్రి అడ్లూరి నేతృత్వంలో సుమారు 70 మంది సీనియర్ కార్యకర్తలు హైదరాబాద్‌కు బయలుదేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, జగిత్యాలలో జరుగుతున్న పరిణామాలను, ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలను వివరించాలని భావిస్తున్నారు.

**చిక్కుల్లో డీసీసీ ప్రెసిడెంట్..**
**ముదురుతున్న విభేదాలు**

మరోవైపు, ఈ వివాదం మంత్రి అడ్లూరి తో పాటు డీసీసీ ప్రెసిడెంట్ అడ్లూరి నందయ్యకు కూడా తలనొప్పిగా మారింది. ఒకవైపు అధికార పార్టీ లో చేరిన ఎమ్మెల్యే, మరోవైపు దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న పాత కేడర్.. వీరి మధ్య సమన్వయం కుదర్చలేక జిల్లా నాయకత్వం సతమతమవుతోంది. జీవన్ రెడ్డి ఎపిసోడ్ తర్వాత జిల్లాలో పార్టీని బలోపేతం చేయాల్సింది పోయి, ఇలా వర్గ పోరుతో వీధిన పడటం కేడర్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల నియామకంతో మొదలైన ఈ 'చిచ్చు' చివరకు ఎక్కడికి దారితీస్తుందో చూడాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వివాదానికి ఎలా చెక్ పెడతారో, అసంతృప్త నేతలను ఎలా బుజ్జగిస్తారో వేచి చూడాల్సిందే.



## కందికట్కూర్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

- **పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు రావు**
- **అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బిగుల్ల కృష్ణ**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు రావు డా. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేణు రావుగారు మాట్లాడుతూ, డా. అంబేద్కర్ భారత సమాజానికి అందించిన సేవలు అపారమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్య ద్వారా అభివృద్ధి సాధించాలని ఆయన ఇచ్చిన సందేశం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అన్నారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బిగుల్ల కృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా దేశానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బిగుల్ల విజయ్ అంబేద్కర్ సంఘ ఉప అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి క్యాషియర్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సంఘం సభ్యులు. కంది కట్కూర్ వార్డు సభ్యులు మాజీ ఎంపిటిసి యాస తిరుపతి మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు నాయకులు, యువకులు, మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సాయంపేటలో నూతన బస్ షెల్టర్ ప్రారంభం

**ధర్మారం ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని సాయంపేట గ్రామం ఎక్స్ రోడ్డులోని ఆర్టిసి బస్ స్టాప్ వద్ద నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సాయంపేట గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి,ధర్మారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి బస్ షెల్టర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడే దిశగా ఈ బస్ షెల్టర్ ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యాల రజిత రాకేష్,వార్డు సభ్యులు ఆకునూరి మల్లేష్,ఏషమ్మ, సాక్షిత మహేష్,స్వామి, సత్తయ్య,కనుకమ్మా అంజయ్య,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## మున్సిపల్ విలీన గ్రామమైన తిప్పాపూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- **పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**వేములవాడ,ఏప్రిల్,14:ప్రజాజ్యోతి**

భారత రాజ్యాంగ నిర్మాత డా. బీ ఆర్ అంబేద్కర్ జయంతి సంద ర్భంగా తిప్పాపూర్ బస్టాండ్ వద్ద ఘనంగా కార్యక్రమాలు నిర్వ హించారు బస్టాండ్ వద్దగల అం బేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ మున్సిప ల్ చైర్మన్ పుల్కం రాజు అంబేద్క ర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ యన సేవలను స్మరించారు. అంబేద్కర్ సమానత్వం, సామా జిక న్యాయం కోసం చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ, ఆయన ఆలో చనలు సమాజానికి మార్గదర్శక మని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుస రించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ఎల్ల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం సభ్య లు, నాయకులు, పట్టణ కౌన్సిల ర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు...

- **అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యాస శ్రీనివాస్..**

**కొనరావుపేట, ఏప్రిల్.14(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యాస శ్రీనివాస్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించరూ. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం గర్వించే గొప్ప మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయాలను వారు చూపిన బాటను ప్రతి ఒక్కరు అనుసరించాలని అప్పుడే అంబేద్కర్ గారికి నిజమైన నివాళులు అని తెలిపారు ఆధునిక భారతదేశ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆర్థికవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి, సెస్ మాజీ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి, చారి ,రమేష్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





- **పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**వేములవాడ,ఏప్రిల్,14:ప్రజాజ్యోతి**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బాబా సాహెబ్ చూపిన మార్గంలో పయనించడం ద్వారానే సామాజిక సమానత్వం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ పట్టణ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు మరియు వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భీమ్ నినాదాలతో నివాళులు అర్పించారు.

## ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ఇల్లంతకుంట ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని స్థానిక వాణినికేతన్ హైస్కూల్లో ఆవరణలో ఇల్లంతకుంట ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు తూముకుంట మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన గోడపత్రిక,కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తూముకుంట మోహన్ రెడ్డి మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న హిందూ సమాజాన్ని ఏకత్రాటిపై సంఘటిత పరచాలని ఉద్దేశంతోనే హిందూ సమ్మేళన బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 21 తేదీ న మంగళ వారం రోజున సాయంత్రం 5 గంటలకు గంగాధర క్షేత్రం ప్రక్కన ఉన్న స్థలం లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు.ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖండ జాగరణ సమితి సభ్యులు బత్తిని ఆంజనేయులు, కాసుపాక కిషన్,ఎగుర్ల శ్రీనివాస్, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ప్రధాన కార్యదర్శి ఈదుల రవీందర్ రెడ్డి,కోశాధికారి నార్ల రామ్ కిషన్,అనంతారం గ్రామ సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేశం,హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు,వీరారెడ్డి, బొల్లం ధనుంజయ్,రామ్ సేటు, కునబోయిన బాలరాజు, పర్స అయిలయ్య, అక్కెం నాగరాజు,బత్తిని స్వామి,పండుగ వెంకటి,అన్నాడి నవీన్ రెడ్డి,సార శశికాంత్,సింగరి శ్రీనివాస్,నారెడ్డి కిషోర్,నార్ల దినేష్,మొగిల్లా బాబు,కుమ్మరివేణి సత్యనారాయణ, సింగరి, శ్రీనివాస్, తిప్పారపు రామకృష్ణ, శిరవేణి అంజి, సార రాజు, కోమిటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సార శంకర్, సిరవేణి నర్సయ్య, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి . తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

**జమ్మికుంట, ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట పట్టణంలోని 14వ వార్డులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, 14వ వార్డు కౌన్సిలర్ శిరీషరవి, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్లో అంబేద్కర్ జయంతి

**చొప్పదండి, ఏప్రిల్ 14 ( ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ లో డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ 135వ జయంతి మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, సిబ్బంది, పాఠశాల కెప్టెన్లు, విద్యార్థులు పూలతో నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్, సిబ్బంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు.





## తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రవీణ్ జెకె టోని,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజబింకర్ రాజన్న,బిజెపి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు మరియు దళిత సంఘాల నాయకులు పార్టీల నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బోధించు సమీకరించు పోరాడు" అన్న ఆయన పిలుపు మనందరికీ మార్గదర్శకమని, అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రవీణ్ జెకే టోని, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు గజాబింకర్ రాజన్న,బిజెపి అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు,ఏఎంసీ ఉపాధ్యక్షులు నర్సింగం గౌడ్,ఏఎంసి డైరెక్టర్ ఆరెపల్లి బాలు,రమణారెడ్డి,విజయేందర్ రెడ్డి,మునిగేలా రాజు,చుక్క రాజశేఖర్,గుగ్గిళ్ళ భరత్ గౌడ్,పెద్దూరు తిరుపతి,క్యారం జగత్,కోస్ని వినయ్,కన్నె వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

- **ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి ) :**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ కమిషనర్ మహమ్మద్ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను నిరంతరం కొనసాగిద్దామని వారు అన్నారు. బహుభాషా కోవిదుడు, బహుభాషా ప్రవీణుడు, భారతరత్న పొందుపర్చిన రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని హక్కులను సద్వినియోగం చేసుకుంటూ రాజ్యాంగాన్ని పరీ రక్షిద్దామని వారు అన్నారు. ఆర్టికల్ 13, 14, 19, 20 మహిళల, దళితుల, కార్మికుల హక్కులను ఆయన రచించి ఉన్నారన్నారు. అన్ని కులాల వారికి, అన్ని మతాల వారికి సమానత్వం కల్పించాలి రాజ్యాంగం రచించాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ ఏడి జావిద్ ఏ ఈ వికాస్ డిపిబిఓ దీపిక జేఏవో రాజశేఖర్ రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ సదానందం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ సీనియర్ అసిస్టెంట్ వాణి శ్రీనివాస్ దళిత సంఘ నాయకులు అన్ని పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**జమ్మికుంట, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ కోకన్వీనర్ గోస్కుల అజయ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం, సమాజానికి చేసిన సేవలు, సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై వివరించారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ ఆశయాలు ప్రతిబింబించాయని, వాటిని యువత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిదేనన్నారు.అంబేద్కర్ దేశ అభివృద్ధి, సమగ్రత కోసం కృషి చేశారని, కుల వివక్షత లేని సమాజాన్ని నిర్మించాలని ఆశించిన మహానుభావుడని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పాలిక నిరూప్, సంయుక్త కార్యదర్శి ఆరిఫ్, ఉపాధ్యక్షులు రోహిత్, ఆఫ్రిద్, రామ్ చరణ్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మొలంగూర్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు,

**శంకరపట్నం:ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో తెలంగాణ జన సమితి పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మోరె గణేష్ మరియు వారి సతీమణి విజయ మాజీ సర్పంచ్ మోరె అనూష శ్రీనివాస్ అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరపు జగదీష్ పాల్గొని అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ గారికి పూలమాల శాలువతో సత్కరించినారు ఈ సందర్భంగా ఎంపీడీవో గారు మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్ర అంబేద్కర్ ఆశయం గురించి గ్రామ ప్రజలకు వివరించారు రాజ నీతిజ్ఞుడు న్యాయ కోవిదుడు, విద్యతోనే జ్ఞానం వస్తుందని అంటరానితనం వివక్షలను రూపుమాపడానికి పోరాటం చేసిన మహనీయుడు మహిళలకు సమాజంలో సమాన హక్కుల కోసం పోరాటం చేసిన భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు కులాలు మతాలు లేని సమాజాన్ని నిర్మించుకుందాం ప్రతి దళిత బిడ్డ చదువుకొని ఉద్యోగం చేసి నాయకుడవ్వాలి ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూదరి రాజు, ఉప సర్పంచ్ దండు రాజేష్ వార్డ్ మెంబర్లు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసి వావిలాల రాజు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# ఎలాబోతారంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- **500 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు**
- **అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**సైదాపూర్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** సైదాపూర్ మండల పరిధిలోని ఎలాబోతారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నమిండ్ల రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు నమిండ్ల రవీందర్, ముఖ్య అతిథిగా పాల్గొన్న మారబోయిన వేణుమాధవ్ ప్రసంగించారు.సమాజంలో అసమానతల తొలగింపునకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని వారు కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగ ఫలాల వల్లే నేడు అన్ని వర్గాలకు సమాన హక్కులు లభిస్తున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని సుమారు 500 మందికి భోజన వసతి (అన్నదానం)ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమానికి గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భాష వేని రవీందర్, బావు తిరుపతి, నమిండ్ల సంపత్ కుమార్, ఉప సర్పంచ్ బావు సురేష్, గ్రామ కార్యదర్శి మహంకాళి హరీష్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారం రామచంద్రం, కలకోటి కిషన్ రావు, ప్రొఫెసర్ శేఖర్ సార్, నాయకులు మారపల్లి శ్రీనివాస్, తునికి వసంత్, డి రవీందర్, గ్రామ పెద్దలు, యువకులు మరియు దళిత సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# మాజీ సర్పంచ్ దురుసు ప్రవర్తన మారదా?

**చొప్పదండి, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):** ఎన్ని విధాల విమర్శలు, ఆరోపణలు వచ్చినా చొప్పదండి మండలానికి చెందిన మాజీ సర్పంచ్ వైఖరి మారడం లేదు. తన దురుసు ప్రవర్తనని మార్చుకోవడం లేదు. తన అరాచకాలపై ఎవరు ప్రశ్నిస్తే వారిని దుర్భాషలాడడం, సంఘ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి రాజకీయం చేయడం పరిపాటిగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. ఒక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న ఆరోపణతో సదరు మహిళ బంధువులు పాదరక్షలతో దేహశుద్ధి చేశారు. తిట్లలో ఎన్ని రకాలు ఉన్నాయో అన్ని తిట్లను సదరు మహిళ బంధువులు ఈ మాజీ సర్పంచ్ పై ప్రయోగించారు. అయినా సిగ్గు, లజ్జ, మానం, అభిమానం వదిలేసిన సదరు మాజీ సర్పంచ్ ను తన భార్య సైతం ఈ విషయం తెలిసి చితకబాదింది. తన సోదరుడు కూడా మాజీ సర్పంచ్ ఆగడాలు భరించలేక పలుమార్లు దేహశుద్ధి చేశాడు. అయినా మాజీ సర్పంచ్ వైఖరిలో ఇసుమంతైనా మార్పు రాకపోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సంఘ వ్యతిరేక శక్తులు, జులాయిలు, బైకుల దొంగతనం కేసుల్లో నిందితులను వెంటేసుకొని రాజకీయం చేయడం పట్ల పలువురు అసహ్యించుకుంటున్నారు. గతంలో ఈ మాజీ సర్పంచ్ ఒక మహిళ ప్రజా ప్రతినిధిని సైతం మద్యం మత్తులో దుర్భాషలాడాడు. సొంత పార్టీ నాయకులనే ప్రెస్ మీట్ లు పెట్టి బ్లాక్మెయిల్ చేయడం ఇతని నైజం. ఇటువంటి వాడిని ప్రజాప్రతినిధిగా గతంలో ఎన్నుకున్నందుకు తాము సిగ్గుపడుతున్నామని పలువురు వ్యాఖ్యానించారు. తొండలు ముదిరి ఊసరవెల్లులైనట్లు కొందరు రౌడీలు ముదిరి రాజకీయ నాయకులయ్యారని పలువురు అంటున్నారు. రౌడీలు, రౌడీ రాజకీయాలు సినిమాల్లోనే కనిపించేవని, ప్రస్తుతం కనుల ఎదుటే రౌడీ రాజకీయాలు, వీరికి మద్దతు పలికే రాజకీయ నాయకుల వైఖరి కనబడుతోందని అంటున్నారు. ప్రజలు అసహ్యించుకుంటున్నా సదరు మాజీ సర్పంచ్ అరాచక శక్తులతో కలిసి బెదిరింపు రాజకీయాలు చేయడం మానటం లేదు. అయినా ఈ మాజీ సర్పంచ్ ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ ఓటమిపాలేనని పలువురు సెటైర్లు వేస్తున్నారు. ఏ పార్టీలో ఉన్నా అంతా తానే అన్నట్లు వ్యవహరించే మాజీ సర్పంచ్ తనకు లేని విలువను ఉన్నట్టుగా సృష్టించడంలో చాలా తిప్పలే పడుతుంటాడని తనతో పార్టీలో పని చేసిన కార్యకర్తలు చెప్పారు. సదరు మాజీ సర్పంచ్ బ్లాక్మెయిలింగ్, మైండ్ గేమ్ తో పావులు కదపాలి అనుకుంటాడని, అయితే అది బెడిసికొడుతుందని వారన్నారు. తన స్థాయికి మించి ఊహించుకుంటాడని, తాను ఒక మాజీ ఎమ్మెల్యే ,మాజీ ఎంపీ లాగా ఊహల్లో తేలియాడుతుంటాడని వారు చెప్పారు. రాజకీయాలు అంటే ప్రజాసేవ కాదని, వ్యాపారం అని భావిస్తున్న సదరు మాజీ సర్పంచ్ మొన్నటి ఎన్నికల్లో పోటీ చేయడానికి జంకడం కొసమెరుపు.

# గౌడ విద్యార్థులకు ఘన సన్మానం

**చొప్పదండి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణ గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె సాయికృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన గౌడ విద్యార్థులు బుర్ర అర్చన, మంద శివాని, జాగిరి బిందు, జాగిరి పూజ, పేరుమండ్ల విజయ్ కుమార్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, వారిని శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర మల్లేశం, పూదరి మధు, బొడిగె శ్రీనివాస్, బొడిగె గంగరాజు, బుర్ర హరీష్, బొడిగె అనిల్, బుర్ర రవి, జాగిరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపల్లి బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం...

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండలంలోరాచర్ల గొల్లపల్లి బస్టాండ్ సమీపంలో గాంధీ విగ్రహానికి ఎదురుగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కోట సతీష్ వారి సహకారంతో చలివేంద్రాన్ని మంగళవారం రోజు ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఎల్లారెడ్డిపేట కార్యకర్తలు పాల్గొన్నారు











# చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన వ్యక్తి అంబేద్కర్ సర్పంచ్ ఊరాడి సునీత రాజిరెడ్డి

**వేములవాడ,ఏప్రిల్,14:ప్రజాజ్యోతి**

వేములవాడ అర్బన్ మండలం,రుద్రవరం గ్రామంలో... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఊరాడి సునీత రాజిరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ...భారత దేశ గమనాన్ని మార్చిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన చూపిన బాటలో నడవడం మనందరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నిరంతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన కోసం గ్రామంలోని యువత, విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కులమతాలకు అతీతంగా సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, ప్రముఖులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు.

## బింగి మధు ఆధ్వర్యంలో... ఘనంగా 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలు

**వేములవాడ,ఏప్రిల్,14: ప్రజాజ్యోతి**

వేములవాడ పట్టణం,మల్లారం చౌరస్తాలో... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బింగి మధు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఒల్లెం నాగరాజు, గసికంటి తిరుపతి, మాజీ సర్పంచ్‌లు నేదురి రాజు,పండగ తిరుపతి, అడ్వకేట్ వేణు, మల్లారం రవి, తిరుపతి తదితరులు పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కులు, నేడు ప్రతి పౌరుడికి రక్షణగా ఉన్నాయని తెలిపారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, దేశం గర్వించదగ్గ గొప్ప మేధావి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని, యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.




## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి;**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతా రెడ్డి కూడా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రముఖ సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా మరియు న్యాయవేత్తగా దేశానికి అపార సేవలు అందించారని పేర్కొన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం ఆయన జీవితాంతం పోరాడి దళితులు మరియు మహిళల హక్కుల సాధనకు విశేష కృషి చేశారని తెలిపారు.



అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా సేవలందించారని, సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కుల పరిరక్షణకు ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. అనంతరం ఆయన బౌద్ధమతాన్ని స్వీకరించి సమాజానికి సమానత్వ సందేశాన్ని అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని కొత్తపేటలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఘనంగా సాగింది. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ గ్రామంలో ఐక్యత, సమానత్వ సందేశాలు ప్రతిధ్వనించాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్ మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, స్వాభిమానానికి ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన మార్గం ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి విద్య, సేవా కార్యక్రమాలలో ముందుండాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు కాలాతీతమని, నేటి సమాజానికి కూడా మార్గదర్శకమని తెలిపారు. సమాన హక్కులు, న్యాయం, స్వేచ్ఛ, స్వాభిమానంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గ్రామస్థులు అంబేద్కర్ బాటలో నడుస్తూ ఐక్యంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంగారెడ్డి ఉప సర్పంచ్ ఎర్రవెల్లి రామారావు, వార్డు సభ్యులు కల్లేపెల్లి దేవేందర్, మండల సదానందం, అన్నమనేని హరీష్ రావు, బాల్సాని రజిత, కుడుదల సదానందం, ఎర్రవెల్లి వేణుగోపాలరావు, ఆకుల రాజయ్య, ఆకుల నాగేష్, ఎలిగేటి సదానందం, మారేడు గుండ సదానందం, కుమారస్వామి, పొన్నం రవి, కల్లెపెల్లి శంకర్ కుమార్, దేవేందర్, మహేష్, శ్రావణ్, అనిల్, వినోద్, రవి, భరత్, సాయి, పృధ్విరాజ్, సాయి తిరుపతి, సాగర్, స్వామి, దుర్గ స్వామి ప్రతాప్ రమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ కాలనీ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.



# ఇల్లందకుంటలో 'Arrive & Alive–ఫేజ్ 3' రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం

**ఇల్లందకుంట, ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):** ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "Arrive & Alive - ఫేజ్ 3" కార్యక్రమాన్ని మంగళవారం ఇల్లందకుంటలో ఘనంగా నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలను చైతన్యపరచడం, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించేలా ప్రేరేపించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పోలీసులు తెలిపారు. గ్రామాల్లో కమిటీ సభ్యుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసులు వాహనదారులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతక పరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులు ఇచ్చిన ముఖ్య సూచనలు: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ కట్టుకోవాలి.మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని గుర్తుచేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి నిబంధనలు తప్పకుండా పాటించాలి. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని పేర్కొంటూ, "Arrive Safe – Stay Alive" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల కోసం, తమ ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు.






## ఇల్లందకుంటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఇల్లందకుంట,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** సమానత్వ సమాజ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన భారత రాజ్యాంగ శిల్పి డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్, సీనియర్ నాయకులు ఎక్కటి సంజీవరెడ్డి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన, అసాధారణ సంకల్పంతో ప్రపంచ స్థాయి విద్యను సాధించి, తన జ్ఞానాన్ని దేశ సేవకు అంకితం చేశారని కొనియాడారు. చిన్నతనంలో ఎదుర్కొన్న అన్యాయాలు, అవమానాలు ఆయనను వెనుకకు లాగలేకపోయాయని, అవే ఆయనలో పోరాటస్ఫూర్తిని పెంపొందించాయని తెలిపారు. విద్య ద్వారానే సామాజిక విముక్తి సాధ్యమని నమ్మిన అంబేద్కర్, విద్యార్థులకు ఆదర్శప్రాయుడని అన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడిగా అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయమని, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ లభిస్తున్న హక్కులు, స్వేచ్ఛలు ఆయన కృషి ఫలితమేనని స్పష్టం చేశారు.అంబేద్కర్ గారు ఇచ్చిన "Educate, Agitate, Organize" అనే మహత్తర సందేశం నేటికీ సమాజానికి దిక్సూచి వంటిదని పేర్కొన్నారు. చదువు ద్వారా ఎదగాలని, అన్యాయాన్ని ప్రశ్నించాలని, సమాజంలో ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమానత్వాన్ని కాపాడుతూ, వివక్షలేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా శపథం చేశారు.ఈ కార్యక్రమంలో మీస రాజయ్య, గుత్తికొండ రవికుమార్, పెద్ది శివకుమార్, గురుకుంట్ల స్వామి, గూడెపు ఓదెలు, మ్యాదదా తిరుపతి రెడ్డి, గుండరపు సాయి, మారపల్లి వేణు, సామల రాజారెడ్డి, మట్ట అరవింద్ రెడ్డి, వంశీ, భోగం పృథ్వీరాజ్, కనుమల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్

**తిమ్మాపూర్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి )** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మహాత్మ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహాత్మా నగర్ గ్రామ పారిశుద్ధ కార్మికులకు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర గా, బిజెపి నాయకులు, కార్యకర్తలు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి, వేల్పుల ఓదెలు, రామిడి మహేందర్ రెడ్డి, పిట్టల మహేష్, మహాత్మా నగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## డీలిమిటేషన్ న్యాయబద్ధంగా జరగాలి

- **పెద్దపల్లిలో అంబేద్కర్ జయంతి ర్యాలీలో ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి;**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ పాల్గొన్నారు. పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కమాన్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ డీలిమిటేషన్ ప్రక్రియ న్యాయబద్ధంగా, అందరికీ సమాన న్యాయం జరిగే విధంగా జరగాలని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే రాజకీయ ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. బిజెపి పార్టీ స్వలాభం కోసం డీలిమిటేషన్‌ను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని, దీనిపై పార్లమెంట్‌లో రాజ్యాంగబద్ధంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేలా డీలిమిటేషన్ అంశంపై తెలంగాణ గళాన్ని బలంగా వినిపిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నామని చెప్పారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు. అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.




## అంబేద్కర్ జయంతి ఘనంగా.. ఇల్లందకుంటలో బైక్ ర్యాలీ

**ఇల్లందకుంట, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఇల్లందకుంట మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రం నుంచి శ్రీరాములపల్లి గ్రామం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా కార్యకర్తల చేత రాజ్యాంగ పీఠికను పఠింపజేసి, రాజ్యాంగ విలువలను గుర్తు చేశారు. కార్యక్రమానికి హాజరైన బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి దిశానిర్దేశం చేసిన మహానుభావుడని కొనియాడారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు ఆస్తి హక్కులు, సమాన హక్కుల కోసం కృషి చేసిన సంస్కర్తగా ఆయన సేవలను గుర్తు చేశారు. "చదువుకో, సమీకరించుకో, పోరాడు" అనే నినాదంతో విజ్ఞానమే ఆయుధమని చాటి చెప్పిన మేధావి అని పేర్కొన్నారు. దేశానికి చేసిన అపార సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం ఆయనకు అత్యున్నత పురస్కారం 'భారత రత్న' ప్రదానం చేసి గౌరవించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతి రెడ్డి, ఉప్పుల రమేష్, ఇంగ్లే ప్రభాకర్, ఎండీ షఫీ, చింతల ఐలయ్య, సామ కరుణాకర్, గుడికందుల పావని, కొక్కుల దేవేందర్, తుపాకుల సతీష్, మట్ట పవన్ రెడ్డి, సానవేణి శ్రీనివాస్, గురుకుంట్ల సంజీవ్, జోడు సంపత్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, ఇంగ్లే రమేష్, చదువు సాయి రెడ్డి, గడ్డి మహేష్, నల్లగొండ వినయ్, తిప్పరబోయిన సమ్మయ్య, మేకల మురళి, జిల్లెల శ్రీపాల్ రెడ్డి, చిట్ల శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, దేవునూరి లచ్చన్న, గారంపెల్లి శ్రీనివాస్, భోగ జయప్రకాశ్, కోడం నవీన్, కోడం భరత్, గడ్డి రాము తదితరులు పాల్గొన్నారు



# యువత ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

- **బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష**

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి;**

మనోవేదనకు గురై యువత ఆత్మహత్యల బాట పట్టడం సామాజిక ఆవేదనకు గురిచేస్తోందని, ఆత్మహత్యలు దేనికీ పరిష్కారం కావని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష పేర్కొన్నారు. మంగళవారం పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొమరే గ్రామంలో 28 ఏళ్ల యువకుడు, సిద్దిపేటలో ఎంబీబీఎస్ విద్యార్థిని వంటి ఎంతో మంది యువత చిన్న చిన్న సమస్యలకే బలవన్మరణాలకు పాల్పడటం అత్యంత బాధాకరమని అన్నారు. యువత ఇటువంటి విపత్కర నిర్ణయాలు తీసుకోకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తరహాలోనే ప్రత్యేక కౌన్సిలింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సైకాలజిస్టుల ద్వారా గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించి యువతను మనోవేదన నుంచి బయటకు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఇలాంటి టోర్నమెంట్ల ద్వారా యువకులు ఒకరినొకరు కలుస్తూ తమ భావాలను పంచుకోవడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మే 9న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్,జ్యోతిరావు పూలే వంటి మహనీయుల పోరాటాలను గుర్తుచేస్తూ,మహిళల హక్కుల కోసం, ఆస్తి హక్కుల కోసం వారు చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. వారి ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపేట సర్పంచ్ మెడగొని శ్రీనివాస్, ఉప సర్పంచ్ మేకల కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు రాజశేఖర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డిలతో పాటు క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు శ్రవణ్, వెంకటేష్, కిట్టు యాదవ్, రఘు,మీడియా ఇంచార్జ్ తదితర బీసీ నాయకులు, యువకులు పాల్గొన్నారు



# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి.

- **పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ**

**ధర్మారం,ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ధర్మారం మండల కేంద్రంలో వివిధ సంఘాల నాయకులతో కలిసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతి వేడుకలో ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్ మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు సమాజ పున నిర్మాణానికి బలమైన పునాది అని పేర్కొన్నారు.ఆయన చేసిన రాజ్యాంగ రూపకల్పన, సమానత్వం కోసం చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తి దాయకమని అన్నారు.అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎక్స్ రే క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

**ఇల్లంతకుంట ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి)**


రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పల్లె దవాఖానలో ఈ నెల 15,16 తేదీలో నిర్వహించే ఉచిత ఎక్స్ రే క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మామిడి రాజు అన్నారు.దగ్గు,దమ్ము,కఫం ,ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్,ఆస్తమా వంటి లక్షణాలు,అలెర్జీలు ఉన్నవారు ఈ ఉచిత ఎక్స్ రే క్యాంప్ లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే దీని ద్వారా టీబీ వంటి వ్యాధిని ముందే గుర్తించి సరైన చికిత్స తీసుకోవచ్చని సూచించారు.

# పెద్దపల్లి శివారులో నిబంధన విరుద్ధంగా వెంచర్ ఏర్పాటు

- **మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి;**

పెద్దపల్లి పట్టణంలోని ఒక వెంచర్ లేఅవుట్ అభివృద్ధిలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పట్టణ ప్రణాళిక అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) చట్టం-2016 (RERA) ప్రకారం వెంచర్ అభివృద్ధి సమయంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది. అలాగే G.O.Ms.No.292 మరియు G.O.Ms.No.131 ప్రకారం మొత్తం భూభాగంలో కొంత భాగాన్ని రోడ్లు, పార్కులు మరియు సామూహిక అవసరాలకు కేటాయించాలి. అయితే సంబంధిత వెంచర్లో



చేయకుండా ప్లాట్లు విక్రయిస్తున్నారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఈ విషయంపై పట్టణ ప్రణాళిక అధికారుల ద్వారా పూర్తి స్థాయి విచారణ చేపట్టి, అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు వినతి పత్రంపై స్థానికులు సంతకాలు చేసి అధికారులకు సమర్పించారు.



# రాగినేడు పాఠశాల చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం

- **ఇస్రో 'యువిక'కు శ్రీ నిత్య ఎంపిక**
- **వరుసగా మూడోసారి ఇస్రో ఎంపికల్లో హ్యాట్రిక్ సాధించిన ప్రభుత్వ పాఠశాల**

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి;**



పెద్దపల్లి మండలం రాగినేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరోసారి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) నిర్వహించే "యువిక-2026" (Young Scientist Programme) కు ఈ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఇల్లందుల శ్రీ నిత్య (తండ్రి: అంజిబాబు) ఎంపిక కావడం విశేషం. తెలంగాణ రాష్ట్రం నుంచి కేవలం 10 మంది విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం దక్కగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థినిగా శ్రీ నిత్య నిలిచింది. హ్యాట్రిక్ విజయం - రాగినేడు పాఠశాలకు గర్వకారణం హైదరాబాద్‌లో 15 రోజుల పాటు నిర్వహించే యంగ్ సైంటిస్ట్ వర్క్‌షాప్‌లో శ్రీ నిత్య పాల్గొననుంది. ఈ సందర్భంగా రాగినేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఇస్రో యువిక కార్యక్రమానికి వరుసగా మూడోసారి విద్యార్థులు ఎంపిక కావడం ప్రత్యేకత. దీంతో పాఠశాల జిల్లాలోనే అగ్రగామిగా నిలిచింది. ఈ విజయానికి మార్గదర్శకులైన గైడ్ టీచర్ జగదీశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందాన్ని గ్రామ పంచాయతీ ప్రతినిధులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ ఈ సందర్భంగా సర్పంచ్ సోమకుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఏమాత్రం తక్కువ కాదని మన గ్రామ విద్యార్థులు నిరూపిస్తున్నారని తెలిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా అత్యధిక మార్కులు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకొస్తున్నారని అన్నారు. శ్రీ నిత్య సాధించిన ఈ విజయం గ్రామానికి, పాఠశాలకు, విద్యార్థులందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ఆచరించాలి

- **రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**పెద్దపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి;**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మైనింగ్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణానికి చేరుకున్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ద్వారానే భారతదేశం నేడు ప్రపంచానికి ఆదర్శ దేశంగా నిలుస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తాను వ్యక్తిగతంగా వంద అంబేద్కర్ విగ్రహాలను దానం చేసినట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహాలను దానం చేయడం తనకు గౌరవంగా భావిస్తున్నానన్నారు. దళితుల హక్కుల కోసం అంబేద్కర్ ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని రూపొందించారని, ఆయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు.





# పెద్దంపల్లి లో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**జమ్మికుంట, ఏప్రిల్13 (ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మండలం పెద్దంపల్లిలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్డీ) హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... అంబేడ్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకాలని, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. యువత అంబేడ్కర్ బాటలో నడవాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ చేసిన పోరాటం వర్ణనాతీతమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే దిలీప్, చిరంజీవి, పెద్దంపల్లి గ్రామ సర్పంచ్ ఏగీత పద్మ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడు పంచాయతీకి అంబేడ్కర్ పేరు పెట్టాలని వినతి

**ఇల్లందకుంట, ఏప్రిల్14 (ప్రజాజ్యోతి):**

ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామ పంచాయతీ కార్యాలయానికి 'డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గ్రామ సచివాలయం'గా పేరు మార్చాలని కోరుతూ మంగళవారం గ్రామ పాలక వర్గానికి వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు సిరిసేడు గ్రామ 1వ వార్డు సభ్యుడు కోడం మహిపాల్, సర్పంచ్ రేనుకుంట్ల శ్యామలకుమార్, ఉప సర్పంచ్ నాగపూరి వంశీ, కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గారు చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ, ఆయన గౌరవార్థం గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఆయన పేరు పెట్టాలని, తద్వారా భవిష్యత్ తరాలకు ఆయన ఆలోచనలు మరింత చేరువ కావాలని మహిపాల్ కోరారు. ఈ అంశంపై పాలకమండలి సమావేశంలో చర్చించి, తీర్మానం అనంతరం తగిన నిర్ణయం తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు...

- **రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు...రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**
- **అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల ద్వారా ఆర్థిక సాధికారత**
- **యువతకు ఉపయోగపడే విధంగా స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు**
- **అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-14 ప్రజా జ్యోతి:**

రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో బస్టాండ్ చౌరస్తా వద్ద నిర్వహించిన 135వ అంబేద్కర్ జయంతి వేడుకలలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, 135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నివాళులు అర్పించడం జరుగుతుందని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత భారత దేశానికి రాజ్యాంగం రచించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. కుల మతాలకతీతంగా ప్రపంచమే కొనియాడే విధంగా భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని మంత్రి తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తి ముందుకు తీసుకుని వెళ్లే విధంగా మనమంతా పనిచేయాలని అన్నారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ తో ఒక హబ్ తేరు చేద్దామని, ఈ నిర్మాణాలకు సంబంధించి అవసరమైన నిధులు తప్పనిసరిగా ప్రభుత్వం తరపున మంజూరు చేస్తామని, ఈ నాలెడ్జ్ సెంటర్ వల్ల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని మంత్రి తెలిపారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభించాలనే మంత్రి కలెక్టర్ కు సూచించారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 నుంచి 30 కోట్ల రూపాయల వరకు మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద అందించామని మంత్రి తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో తమ నాయకుడు రాహుల్ గాంధీ నిత్యం పనిచేస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు తాము నిరంతరం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే తరాలకు అంబేద్కర్ స్ఫూర్తి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి వర్గానికి తమ హక్కులు తెలియజేసే స్వాతంత్రాన్ని అందించిన రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టామని అన్నారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకొని వచ్చామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎస్సీ సబ్ ప్లాన్ గైడ్ లైన్స్ యథా విధంగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అతి గొప్ప ప్రజాస్వామ్య రూపంతో అతి పెద్ద రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ తీర్చిదిద్దారని తెలిపారు. కులాలకు మతాలకు అతీతంగా అందరూ గౌరవించాల్సిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే ఆలోచన తనకు ఎప్పుడూ లేదని ప్రభుత్వ విప్ తెలిపారు అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ 5 కోట్ల నిధులు మంజూరు చేయాలని, దానికి సంబంధించిన ప్రకటన వెంటనే చేయాలని ప్రభుత్వ విప్ మంత్రి ను కోరారు. ప్రకటన చేయడంతో పాటు మరో 15 రోజులలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐలాండ్ మాదిరి అభివృద్ధి కోటి రూపాయలతో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిందని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, నిధులను అందిస్తుందని, ఎస్సీ ఎస్టీ కులాల వారికి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను కొనసాగిస్తూ, ఆ దిశగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి రాంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అధికారి ఎం. రవీందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**ధర్మారం,ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి):** ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మై భారత్ మేరా యువభారత్ మరియు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మందాల శ్రావణి హరీష్* హాజరై ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన చేసిన సేవలను తెలియజేశారు.సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్ పూసాల మల్లేశం, వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మరియు మహిళాల గ్రూప్ వివో లు, గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గ్రామపంచాయతీ సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిb 135వ జయంతి సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ లింగయ్య, ఎం.ఎ.ఈ సతీష్, టీపిఓ నరేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంగాధరలో ఘనంగా అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు

**గంగాధర ఏప్రిల్ 14:(ప్రజా జ్యోతి)** గంగాధర మండలం మధురనగర్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ... యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో డి.



రాము, ఆర్ఐ. సంతోష్ కుమార్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గంగాధర్ ప్రవీణ్, సర్పంచ్ వేముల భాస్కర్, ఉప సర్పంచ్ తూము రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, ఏప్రిల్ 14: (ప్రజా జ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణం జాతీయోత్సవ వాతావరణాన్ని తలపించింది. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావుకు స్థానిక ప్రజలు, అంబేద్కర్ సంఘాలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రారంభంలో పంచశీల జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తరువాత కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేయడంతో వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి. మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు న్యాతరి ప్రభాకర్ అధ్యక్షతన అధికారిక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు సమాజ నిర్మాణానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను రాజ్యాంగంలో ప్రతిష్ఠించి దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో ఉన్న అంటరానితనం, అసమానతలను నిర్మూలించేందుకు ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. అట్టడుగు వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో



అవకాశాలు కల్పించేందుకు రిజర్వేషన్ విధానాన్ని ప్రవేశపెట్టిన దూరదృష్టి గల నాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలు, ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధిలో భాగంగా అంబేద్కర్ ఐలాండ్ నిర్మాణానికి రూ.50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. రానున్న అంబేద్కర్ జయంతి నాటికి ఈ పనులను పూర్తి చేయడమే లక్ష్యమని తెలిపారు. అలాగే అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు విషయమై దాతలు ముందుకు రాకపోతే తానే స్వయంగా ఖర్చు చేసి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని స్పష్టం చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్యతో పాటు పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, ఎస్సీ సెల్ నాయకులు, యువజన సంఘాలు, మహిళలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంబేద్కర్ ఆశయాలను చాటి చెప్పే నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. సమాజంలో సమానత్వం సాధించడమే లక్ష్యంగా అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు. మొత్తం మీద సుల్తానాబాద్‌లో నిర్వహించిన ఈ వేడుకలు ప్రజల్లో ఐక్యత, సామాజిక చైతన్యాన్ని మరింత బలపరిచాయి.

# మహాత్మనగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**తిమ్మాపూర్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ లో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వ సమాజ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన భారత రాజ్యాంగ శిల్పి డా. బి. ఆర్.అని తెలిపారు.సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన, అసాధారణ సంకల్పంతో ప్రపంచ స్థాయి విద్యను సాధించి, తన జ్ఞానాన్ని దేశ సేవకు అంకితం చేశారని కొనియాడారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో గూడా స్వామి,కొంపెల్లి రమేష్,గూడా తిరుపతి, కొంపెల్లి ప్రసాద్, అటుకులు నవీన్, కోదాటి రవిచంద్ర,నాయిని రమేష్,బొబ్బిలి నరేష్, అఖిల్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి డా. బి. ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివి

- **ముస్తాబాద్‌లో డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**ముస్తాబాద్, ఏప్రిల్ 14( ప్రజా జ్యోతి ):** దేశానికి డా. బి. ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ప్రజా ప్రతినిధులు కొనియాడారు. భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజా ప్రతినిధులు, డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రపంచంలోనే పేరొందిన గొప్ప న్యాయవాది, మానవతావాది అని పేర్కొన్నారు. లండన్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయం ఆయనకు “మాస్టర్ ఆఫ్ ఆల్ సైన్సెస్” వంటి గౌరవాలను అందించిందని తెలిపారు. అన్ని రంగాలలో ప్రావీణ్యం కలిగిన గొప్ప సామాజిక సంస్కర్తగా ఆయన నిలిచారని కొనియాడారు. దేశానికి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించి, భవిష్యత్తులో ఎదురయ్యే అనేక సవాళ్లకు పరిష్కార మార్గాలు చూపిన మహానుభావుడిగా డా. బి. ఆర్. అంబేద్కర్ను స్మరించుకున్నారు. అంబేద్కర్ కలలుగన్న సమానత్వ సమాజం సాధించాలంటే



తల్లిదండ్రులు పిల్లలను విద్య వైపు ప్రోత్సహించాలని, నేటి యువత ఆయన ఆశయాలతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలక వర్గ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## షాపుల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: ఎస్సై చంద్రకుమార్


**సుల్తానాబాద్,ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):**

స్వర్ణకారులు తమ దుకాణాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ సూచించారు. పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో జిల్లా స్వర్ణకారుల సంఘం కార్యవర్గ సమావేశం సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు ఆభరణాల తయారీ, కొనుగోలు-అమ్మకాలు వంటి లావాదేవీలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి లావాదేవీకి సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయడం తప్పనిసరి అని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. దుకాణాలకు వచ్చే వినియోగదారుల ఆధార్ కార్డులను పరిశీలించడంతో పాటు అవసరమైతే జిరాక్స్ ప్రతులను తీసుకోవాలని సూచించారు. అపరిచితులతో లావాదేవీలు జరపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ముఖ్యంగా భారీ మొత్తంలో బంగారం కొనుగోలు చేసే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. గతంతో పోలిస్తే రికవరీ కేసులు తగ్గుముఖం పట్టాయని, రికవరీల విషయంలో పోలీసులు అనవసర వేధింపులకు పాల్పడరని స్పష్టం చేశారు. స్వర్ణకారులు ఎప్పటికప్పుడు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి రామోజీ రాజు, కోశాధికారి కనపర్తి భాస్కర్, గౌరవ అధ్యక్షుడు వెంకట నరసయ్య, ముఖ్య సలహాదారు కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న)తో పాటు జిల్లా, మండల స్థాయి నాయకులు పోలాస సత్యనారాయణ, ఈశ్వర చారి, రామ్మూర్తి, కట్ట నాగేశ్, రాజమౌళి, శ్రీధర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్ లో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు...

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):**

రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో ప్రతి ఒక్కరికి సమన్యాయం ఉండాలని రాజ్యాంగాన్ని నిర్మించిన డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ లో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీస్టడీ సర్కిల్ కోర్స్ కోఆర్డినేటర్ హరీష్, సురేష్, రాజేంద్రప్రసాద్, వనిత పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతకే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

- **మానవ తప్పిదాలే ప్రమాదాలకు కారణం**
- **కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 14,ప్రజాజ్యోతి:**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రేకుర్తి చౌరస్తాలో మంగళవారం 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణమని తెలిపారు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం,డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, ట్రాఫిక్ నియమాల పాటింపు అవసరాన్ని వివరించారు. గతేడాది జిల్లాలో 200 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. పోలీసుల చర్యలతో ప్రమాదాలు 17 శాతం తగ్గినట్లు తెలిపారు.'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రూ.25 వేల ప్రోత్సాహకం, 'రహ వీర్' పథకం కింద రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స అందుబాటులో ఉందని వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, స్థానికులు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి, సీఐ బిళ్ళ కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.






## సుద్దాలలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు.

- **అధ్యక్షుడు దమ్ము రవి...**

**కొనరావుపేట,ఏప్రిల్.14(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం సుద్దాలలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సుద్దాల గ్రామంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సంఘ అధ్యక్షుడు దమ్ము రవి ఆధ్వర్యంలో స్థానిక నాయకుల తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు,కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని గుర్తు చేశారు. సమాజానికి ఆయన ఆలోచనలు మార్గదర్శకమని, అంబేద్కర్ గొప్పతనం గూర్చి వివరించారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షులు ఎర్రవెల్లి రత్నయ్య, మాసం జనార్ధన్, గ్రామ ఉపసర్పంచ్ సాయి, మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు, మాజీ ఉప సర్పంచ్ నాగరాజు ,వార్డు సభ్యులు, కార్యదర్శి అభిలాష్, సంఘ సభ్యులు నర్సయ్య, సురేష్, అనిల్, పవన్, దిలీప్, కరుణాకర్ నాయకులు సంజీవ్, మహేష్, గంగయ్య, సుమన్, లక్ష్మణ్, అంజయ్య, ప్రదీప్, రాజిరెడ్డి, ప్రసాద్, మహేందర్, సురేష్, గాయకుడు మత్తయి(మహేశ్), డాన్స్ మాస్టర్ శరత్, మహిళా సభ్యులు,



## ఎకామో "(వీఏఈసీఎంఓ) పద్ధతితో యశోద ఆసుపత్రిలో కీలక వైద్యం

- **అత్యాధునిక చికిత్సతో యువతి ప్రాణాలకు రక్షణ**
- **క్రిటికల్ కేర్ వైద్యుడు డా. ఎం. కార్తిక్ సోమాజిగూడ**

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి )**

29 ఏళ్ల మహిళ ప్రాణాలను అత్యాధునిక జీవనాధార చికిత్స అయిన వీఏ,ఈసీఎంఓ ద్వారా విజయవంతంగా రక్షించారు.సోమాజిగూడ యశోద ఆసుపత్రి వైద్యుల బృందం. సెప్టిక్ షాక్ కారణంగా గుండె పనితీరు తీవ్రంగా దెబ్బతిని, రక్తపోటు ప్రమాదకర స్థాయికి పడిపోయిన పరిస్థితిలో ఆమెను ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన క్రిటికల్ కేర్ నిపుణులు, కార్డియోథొరాసిక్, ఊపిరితిత్తుల విభాగాల వైద్యులతో కలిసి డా. ఎంవి. రావు మార్గ దర్శకం తో వెంటనే ఈసీఎంఓ చికిత్స ప్రారంభించినట్లు క్రిటికల్ కేర్ వైద్యుడు డా. ఎం. కార్తిక్ అన్నారు. మంగళవారం రోజున యశోద హాస్పిటల్ కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈసీఎంఓ చికిత్స పద్ధతి తో రక్తాన్ని శరీరం బయట శుద్ధి చేసి ఆక్సిజన్ కలిపి మళ్లీ శరీరంలోకి పంపడం ద్వారా గుండె, ఊపిరితిత్తులకు విశ్రాంతి కల్పిస్తారని, తెలిపారు. ఆరు రోజుల చికిత్స అనంతరం, రోగి గుండె పనితీరు మెరుగుపడటంతో ఈసీఎంఓ తొలగించగా, ఆమెను స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేశారు. ఈసీఎంఓ వంటి అత్యాధునిక చికిత్సలు కొద్ది ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయని, అత్యవసర పరిస్థితుల్లో రోగులను అలాంటి సౌకర్యాలు ఉన్న ఆసుపత్రులకు సమయానికి తరలించడం అత్యంత కీలకమని తెలిపారు.ఈ విలేకరుల సమావేశం వైద్యం తీసుకొన్న మౌనిక, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



- మహిళా సాధికారతకు వీ-హబ్ కీలక వేదిక
- డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో యువతకు కొత్త అవకాశాలు
- టాస్క్ ద్వారా నైపుణ్యాభివృద్ధి – ఉద్యోగాలకు మార్గం
- టి-ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఆధునిక విద్య
- వీ-హబ్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్-14 ప్రజా జ్యోతి;**

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో కలిసి వీహబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, వీహబ్ మహిళా సాధికారతకు ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. పెద్దపల్లికి వీహబ్ తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అనేకసార్లు ప్రతిపాదనలు ఇచ్చారని గుర్తు చేశారు. మహిళలు చిన్న వ్యాపార యూనిట్లు ప్రారంభించి CEO స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో వీహబ్ పనిచేస్తుందని అన్నారు. గత రెండేళ్లుగా వీహబ్ CEO సీత అద్భుతంగా సేవలందిస్తున్నారని ప్రశంసించారు. టిఫైబర్ ద్వారా ఆధునిక విద్యను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. చిన్న టీవీ కూడా కంప్యూటర్‌లా ఉపయోగపడే విధంగా టెక్నాలజీ అందుబాటులోకి వస్తోందని తెలిపారు. ఇప్పటికే గ్రామాలకు టిఫైబర్ చేరిందని, త్వరలో ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ప్రజల సహకారం అవసరమని కోరారు. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, భవిష్యత్తులో ఇవి విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. పిల్లలు చిన్న వయసులోనే AI టూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డిజిటల్ లిటరసీ సమ్మర్ క్యాంపులను పైలట్ ప్రాజెక్ట్‌గా రామగుండం, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మండలాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. తరువాత ఈ కార్యక్రమాన్ని మొత్తం జిల్లాకు విస్తరించనున్నామని చెప్పారు. మంత్రి అయిన తర్వాత పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ ప్రారంభించి, విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం మంచి విద్య ఉన్నా ఉద్యోగాలు రాకపోవడం ఒక సమస్యగా ఉందని, దీనికి పరిష్కారంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. హైదరాబాద్ తర్వాత తొలి టాస్క్ సెంటర్ పెద్దపల్లిలోనే ప్రారంభించామని, ఇక్కడ శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు మంచి వేతనాలతో ఉద్యోగాలు పొందారని తెలిపారు. టాస్క్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలను అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగాలు అందరికీ సాధ్యం కాకపోవడంతో, ప్రైవేట్ రంగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని యువతకు సూచించారు. ATC సెంటర్లు, టాస్క్ వంటి కార్యక్రమాలు ఈ లక్ష్యంతోనే ప్రారంభించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వైఎస్సార్ కాలంలో మహిళలను లక్షాధికారులుగా చేస్తామని చెప్పి సాధించామని, ఇప్పుడు అదే విధంగా కోటీశ్వరులుగా చేస్తామని అన్నారు. SHGలకు ఇచ్చే బ్యాంక్ లింకేజ్ రుణాలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. వీహబ్ ద్వారా SHG ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. మహిళలు ఉత్పత్తి నాణ్యతతో పాటు ప్యాకేజింగ్, బ్రాండింగ్‌పైనా దృష్టి పెట్టాలని సూచించారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న మహిళలను హైదరాబాద్‌కు తీసుకెళ్లి మరింత పరిజ్ఞానం అందించనున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఈ సదుపాయాలను నియోజకవర్గ స్థాయికి విస్తరించనున్నామని చెప్పారు. పెద్దపల్లి మహిళలు సహకరిస్తేనే వీహబ్ విజయవంతమవుతుందని, వారిపై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రోజు పెద్దపల్లిలో ప్రారంభమైన వీహబ్ రేపు రామగుండం, మంథని ప్రాంతాలకు విస్తరించనుందని చెప్పారు. శ్రీరాంపూర్‌లో ప్రారంభించిన AI ల్యాబ్ విజయవంతమై, ఇప్పుడు అన్ని పాఠశాలలకు విస్తరించే ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఏ విద్య అయినా సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరిగా మారుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. మార్కెట్లో మంచి ప్యాకింగ్ ఉన్న ఉత్పత్తులను ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నందున, ఎస్.హెచ్.జి మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు కూడా ఆకర్షణీయమైన ప్యాకింగ్ ఉండాలని సూచించారు. టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు ప్రపంచ స్థాయి డిజైన్లతో దుస్తులు తయారు చేస్తున్నారని, పెద్దపల్లి మహిళల్లో అపార ప్రతిభ ఉందని అన్నారు. లింగాపూర్ ప్రాంతానికి చెందిన మహిళలు ఆర్గానిక్ షాంపూ, పేస్ట్ వంటి ఉత్పత్తులు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. వీహబ్ ద్వారా ఈ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, ప్రజల్లో అవగాహన కల్పించవచ్చని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల కోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించామని, గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డీ రహిత రుణాలపై పెద్దగా దృష్టి పెట్టలేదని విమర్శించారు. సుమారు రూ.3100 కోట్ల పెండింగ్ బకాయిలను వదిలివేసిందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎస్.హెచ్.జి లను బలోపేతం చేస్తూ బస్సులు, సోలార్ ప్లాంట్లు, కుట్టు యంత్రాలు, పెట్రోల్ బంకులు వంటి వ్యాపార అవకాశాలను మహిళలకు కల్పిస్తోందన్నారు. మహిళలు తయారు చేసే ఆహార ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి అవుతున్నప్పటికీ సరైన బ్రాండింగ్ లోపించిందని, ఆ లోటును వీహబ్ తీర్చగలదని పేర్కొన్నారు. టాస్క్ సెంటర్ మంచి ఫలితాలు ఇస్తోందని, జిల్లా కేంద్రం కావడంతో పెద్దపల్లిలో వీహబ్ ఏర్పాటు చేయడం సముచితమని అన్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తెలంగాణలో మొదటి స్థానం సాధించి ఇటీవల అవార్డు పొందిందని, దీనికి కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిలో ఎంఆర్ఐ, సిటి స్కానింగ్ సదుపాయాలు కల్పించాలని మంత్రి కోరారు. ఓపి 200 నుంచి 1000కి పెరిగినట్లు, నెలకు 200 ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా రోగులు పెద్దపల్లి ఆసుపత్రికి వస్తున్నారని పేర్కొన్నారు. పెండింగ్ ఆసుపత్రి పనులను వేగంగా పూర్తి చేసి, 2026 డిసెంబర్ నాటికి కొత్త భవనాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వీహబ్ మహిళా సంఘాల (SHG) ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, అవసరమైన అనుమతులు పొందడంలో సహాయపడుతుందని తెలిపారు. ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచడంలో కూడా వీహబ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కొత్త ఆలోచనలు కార్యరూపం దాల్చేందుకు ఈ వేదిక దోహదం చేస్తుందని అన్నారు. అదేవిధంగా, ఆరు నెలల క్రితం అడవి శ్రీరాంపూర్‌లో ప్రారంభించిన AI ల్యాబ్ మంచి ఫలితాలు ఇచ్చిందని, తరువాత జిల్లాలోని పాఠశాలలకు విస్తరించామని తెలిపారు. ప్రస్తుతం టిఫైబర్‌తో కలిసి మంథని, రామగుండం, సుల్తానాబాద్, పెద్దపల్లి ప్రాంతాల్లో విద్యార్థులకు రోబోటిక్స్, AI టూల్స్‌పై సమ్మర్ క్యాంపులు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంథని, ముత్తారం మండలాల పాఠశాలల్లో AI టూల్స్‌ను పాఠ్యాంశంలో భాగంగా ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. మంథనిలో టీవర్క్స్, పెద్దపల్లిలో టాస్క్, వీహబ్ వంటి సంస్థలు ఏర్పాటు కావడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. మరో నెలలో మంథనిలో మరో టాస్క్ కేంద్రం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. టాస్క్ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన యువతకు మంచి వేతనాలతో ఉద్యోగాలు లభించాయని, అదే ఉత్సాహాన్ని వీహబ్ కార్యకలాపాల్లో కొనసాగించాలని సూచించారు. పెద్దపల్లిలో వీహబ్‌ను విజయవంతం చేసి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో సుమారు 91 వేల మహిళలు ఉన్నారని, వారు వివిధ రకాల ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, నూనెలు తయారు చేస్తున్నారని తెలిపారు. ఈ ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు రామగుండంలో మరో వీహబ్ ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రామగుండం పట్టణ ప్రాంతం ఎక్కువగా ఉండడంతో ప్రతి ఇంట్లో చదువుకున్న యువత ఉన్నప్పటికీ నిరుద్యోగం సమస్య ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ, SHG ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. రామగుండంలో జెన్కోకు చెందిన కొన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని విద్య, పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగపడే సంస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఫైబర్ ఎండి శివ ప్రసాద్, వీ హబ్ సీఈఓ సీత , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

